రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కనుల పండువగా గోదాదేవి అమ్మవారి స్నపన తిరుమంజనం

-గోవింద నామస్మరణలతో మారుమ్రోగిన శ్రీవారి ఆలయం



గోదాదేవి అమ్మవారి స్నపన తిరుమంజనం పూజలు నిర్వహిస్తున్న టిటిడి అర్చకులు



బాలాజీమాడ వీధుల్లో ఊరేగుతు భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

**కొడంగల్, జనవరి 16ప్రభాతవార్త**

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీమహలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో గోదాదేవి (ఆండాళ్ అమ్మవారి) స్నపన తిరుమంజనం కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా కొనసాగింది. సంక్రాంతి కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ, వెంకటరమణల అద్వర్యంలో గోదాదేవి అమ్మవారికి విశేష అలరంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బాలాజీమాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం వరహస్వామి ఆలయంలో అమ్మవారికి పాలు, పెరుగు, పసుపు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం తదితర పూజలను నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలు చీర, రవికలతో అమ్మవారికి చాటవైనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కాగ ఆలయంలో గతనెల 17 నుంచి ప్రారంభమైన ధనుర్మాస పూజలు ఆదివారంతో ముగిశాయి. గోదాదేవి స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామస్వామి, ధరూరీ శ్రీనివాసాచార్యులు, పురోహితులు కిట్టుస్వా మి, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, వెంకట్‌రత్నం, ప్రశాంత్‌లతో పాటు పట్టణ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 16, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 25ధరఖాస్తులు అందినటులన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, ధరఖాస్తులు, వినతులను పరిష్కరించటానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు అధికారులు

## నర్సరీలను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 16,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ నర్సరీలను టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ పరిశీలించారు. మండలంలోని పద్మారం, వీరన్నపేట గ్రామాల్లోని నర్సరీలలో పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ చేపట్టిన తెలంగాణకు హారిత హారం కార్యక్రమం ద్వార గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం గ్రామానికి ఒక్క నర్సరీ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నర్సరీలలో పనులు జరగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనసేవక్‌లు తదితరులు ఉన్నారు.



వీరన్నపేట గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్

# 19న కంటి వెలుగు ప్రారంభం

☛జిల్లా కలెక్టర్లతో హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం మంనరతి హరీష్ రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, డిజిపి అంజనీ కుమార్ వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతలు హైదరాబాద్ బిఆర్‌కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ,ఆరోగ్యశాఖ మంనరతి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ..సిఎం కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇది చాలా సున్నితమైన కార్యక్రమని దీనిని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహన సమయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగిన భద్రత కల్పించాలని మంత్రి తెలిపారు. జనవరి18న ఖమ్మంలో సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, జిల్లాలలో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జడ్పిచైర్మన్లు జడ్పిటిసి, ఎంపిపిలు, ఎంపిటిసి ,సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంనరతి ఆదేశించారు.

### కంటి వెలుగును విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు : జిల్లా కలెక్టర్ నిఖిల

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులతో మాట్లాడుతూ...ఈనెల 19 నుండి జిల్లాలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగానే వివరాలను తయారు చేసుకుని ప్రణాళిక బద్ధంగా శిబిరాలను నిర్వహించాలని అన్నారు. రోజుకు గ్రామీణ, మున్సిపాలిటీ పరిధిలో ఉదయం, సాయంత్రం కలిపి 120=130 కంటే తక్కువ కాకుండా కంటి పరీక్షలు నిర్వహించేం దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపాలి టీలలో ప్రజలు ఇళ్లల్లో ఉండే విధంగా, కంటి వెలుగులో ప్రజాప్ర తినిధులను, కౌన్సిలర్లను భాగస్వామ్యం చేసి వారి సహకారంతో కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ ,జిల్లా ప్రత్యేక అధికారులు సమన్వ యంతో పని చేస్తూ బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు, వార్డు ప్రత్యేక అధికారులు, మెడికల్ అధికారులు, మెడికల్ సూపర్‌వైజర్, పిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్‌ఎమ్‌లు, ఆశావర్కర్ల సేవలను కూడా తీసుకోవాలని ఆమె సూచించారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులతో పాటు విలేజ్ రెవెన్యూ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్, చౌకధర దుకాణాల డీలర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని అందరికి భాగస్వాములను చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని ఆమె సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్, డిపిఓ తరుణ్ కుమార్, అడిషనల్ ఎస్పీ రషీద్, వికారాబాద్, పరిగి కొడంగల్ మున్సిపల్ కమిషనర్లు శరత్ చంద్ర, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్‌లు, పాల్గొన్నారు.

### మేడ్చల్ కలెక్టరేట్‌లో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 16, ప్రభాతవార్త :** ఈ నెల 19వ తేదీన మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, దీనిలో ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డు తప్పనిసరి వెంట తెచ్చుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. అయితే ఈ నెల 18వ తేదీన సిఎం కెసిఆర్ ఖమ్మం జిల్లాలో కంటి వెలుగును ప్రారంభిస్తున్నందున ఇక అన్ని జిల్లాలో 19వ తేదీన కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకటించారు. అయితే ఈ సందర్భంగ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కంటి వెలుగు కార్యక్రమం అమలుపై అధికారలతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో 18న సిఎం ప్రారంభిస్తున్నారని, 19న అన్ని జిల్లాల్లో భాగంగ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చె వైద్యుల, సిబ్బంది కోసం తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంపిడిఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఆయా శాఖల సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. రాత్రి పూట కూడ ఉండేందుకు తగు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. 17న ట్రయల్ రన్ ప్రతి క్యాంపు ప్రదేశంలో నిర్వహించి సామాగ్రిని పరిశీలించి సర్టిపై చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగ 480లొకేషన్లు, 79బృందాలు, 27,51, 810మందికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్యులు, ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు క్యాంపులు నిర్వహించేది ప్రజలకు తెలియజేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, డిసిపి సందీప్, జడ్పీసిఇఓ దేవసహాయం, డిఆర్‌డిఓ పద్మజారాణి, డిపిఓ రమణమూర్తి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హరీశ్, పాల్గొన్న తదితరులు

## అంగరంగ వైభవంగా క్షేత్రగిరి జాతర

☛స్వామి వారిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 16. ప్రభాతవార్త ః** ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామ శివారులోని క్షేత్రగిరి గుట్టపైన గల వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గత నాలుగు రోజులుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం జాతరను నిర్వహించారు. ఈ జాతరకు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా మంత్రి స్వామివారిని మొక్కులు సమర్పించి ప్రజలను కాపాడి, సుఖ సంతోషాలతో జీవించే విదంగా చూడాలని వేడుకున్నారు. కాగా సంక్రాంతి పండుగ మరుసటి రోజు నిర్వహించిన ఈ జాతరకు మేడ్చల్, శామీర్‌పేట మండలాలతో పాటు సమీప సిద్దిపేట జిల్లాలో పలు ప్రాంతాల ప్రజలు వేలాదిగా తరిలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం జనసందోహంతో కిటకిటలాడింది. ఆలయ ముఖ ద్వారం నుండి గుట్టపై వరకు దారులతో నిండిపోయింది. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు ఇదే పెద్ద జాతర, భక్తుల కోరికలే తీర్చే దేవుడిగా ప్రసిద్ది గాంచిన స్వామివారి జాతర సంవత్సరాల నుండి ఆనవాయితీగా జరుపుకోవడం విశేషం, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గుట్ట మీద వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయగా, ఆర్టీసీ ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నిడిపించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ భాస్కర్ యాదవ్, వైస్ ఎంపిపి వెంకటేష్, నాయకులు రాజమల్లారెడ్డి, దర్శన్, నారాయణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి



క్షేత్రగిరి గుట్టపై భక్తులు

## సంజీవపురం జాతరలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే



దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు.

**కొందుర్గు, జనవరి 16, (ప్రభాతవార్త) :** మండల పరిధిలని వెంకిర్యాల గ్రామ శివారులో గల శ్రీ సంజీవపురం వెంకటేశ్వర స్వాని మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ సంజీవపురం వెంకిర్యాల స్వామి బ్రహోత్సవాలల్లో పాల్గొనడానికి వారు రాగానే ఆలయ ధర్మకర్తల మండల సర్పంచు వివిధ పార్టీల నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం తర్వాత జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువలతో సన్మానించారు. అనంతరం ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... దేవాలయం ఆవరణలో పంక్షన్‌హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పరిసరాల గ్రామాల ప్రజలు సంతోషంగా జాతర జరుపుకోవటం మంచి సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఛైర్మన్ కె.రామకృష్ణ, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, లింగంగౌడ్, నర్సింలు, నాయకులు రామకృష్ణ, దూలయ్య, మాసయ్యగౌడ్, రాఘవేందర్ గౌడ్, నటరాజన్, శ్రీశైలం, గోవింద్, సుధాకర్‌గౌడ్, రాజా నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**షాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేని యేడల చట్టరీత్యా చర్యలు తప్పవని షాబాద్ ఇన్స్పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్ తెలిపారు. సోమవారం షాబాద్‌లో వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నడిపించేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కార్లు నడిపించే వాహనదారులు సీట్‌బెల్ట్ పెట్టుకుని నడపాలన్నారు. ముఖ్యంగా మధ్యం సేవించి వాహనాలు నడిపించడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించిన యేడల వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ వెంట ఎస్సై బాల్‌రాజ్, ఏఎస్సై శంకర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ కృష్ణగౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.



షాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో గాలిపటాలు ఎగురవేస్తున్న యువకులు



అన్నోజిగూడ మిరాలం కుంట బతుకమ్మ ఘాట్ వద్ద సంక్రాంతి సందర్భంగా గాలి పటాలు ఏగురవేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ప్రజలు మూడు రోజుల పాటు పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో సంక్రాంతి సంబురాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మూడు రోజులు పాటు వాకిళ్లలో రకరకాల అందమైన ముగ్గులు, గొబ్బెమ్మలు దర్శనమిచ్చాయి. మహిళలు వాకిళ్లను ఆవుపేడతో అలికి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగు పళ్లు, నవధాన్యాలు పోశారు. ఆకాశంలో గాలిపటాల సందడి నెలకొంది. చిన్నా పెద్దా పంతగులు ఎగురవేస్తూ సందడి చేశారు. గ్రామాల్లో హరిదాసులు, గంగిరెద్దులు కనిపించలేదు. ఇళ్లలో రకరకాల పిండివంటలు, సాంప్రదాయ ఆహారాలు తయారు చేసుకున్నారు. పండుగకు బంధు మిత్రులను ఆహ్వానించుకొని వేడుకగా జరుపుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఘట్‌కేసర్, కొండాపూర్, చౌదరిగూడ, ఎన్‌ఎఫ్‌సీ నగర్, శివారెడ్డిగూడ, ఘణాపూర్, ఎదులాబాద్, వెంకటాపూర్, వెంకటాద్రిటౌన్‌షిప్, జోడిమెట్ల, మర్రిపల్లిగూడ, బొక్కోనిగూడ తదితర గ్రామాలు, కాలనీల్లో సంక్రాంతి వేడుకలు మిన్నంటాయి. పండుగ సందర్భంగా రైళ్లు, బస్సులు, ప్రైవేటు వాహనాలలో ప్రయాణికుల రద్దీ అధికంగా నెలకొంది. గాలిపటాలు, రంగులు, మద్యం, మాంసం, చికెన్ విక్రయాలు జోరుగా జరిగాయి. మండలం నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఐనవోలు, కొమురవెల్లి మల్లన్న దర్శనాలకు తరలివెళ్లారు. కొందరు కోడిపందేలలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు వెళ్లారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిగా ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం కావడంతో పలువురు శుభకార్యాలు నిర్వహించేందుకు సిద్దమవుతున్నారు.

**అన్నోజిగూడలో**

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 16, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ మిరాలం కుంట బతుకమ్మ ఘాట్ వద్ద సంక్రాంతి సంబరాలు చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదీనం సందర్భంగా మిరాలం కుంట బతుకమ్మ ఘాట్ వద్ద బోగి మంటలు వేయడంతో పాటు గాలి పటాలు ఏగురవేసి సంబంరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరికీ సుఖసంతోషాలను ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ ప్రజలకు పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. అనంతరం యువకులతో కలిసి గాలిలోకి చైర్మన్ కొండల్ రెడ్డి గాలిపటాలు ఏగురవేసి కైట్ ఫెస్టివల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు గొంగళ్ల బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మోటుపల్లిశ్రీనివాస్, జితేందర్ నాయక్, శ్రీధర్, లోకేశ్, రాదారపు మహేశ్, గాంధారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో గంజాయి పట్టివేత

**శామీర్‌పేట, జనవరి 16, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని బస్టాప్ చౌరస్తా వద్ద ఓ వ్యక్తి నుంచి 2కిలోల డ్రై గంజాయిని పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం శామీర్‌పేట ఆర్టీసి బస్టాప్ (నల్సార్) చౌరస్తా వద్ద ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో తిరుగుతుండగ శామీర్‌పేట పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగ అతన్ని అనుమానించి తనిఖీ చేయగ అతని వద్ద ఉన్న బ్యాగులో డ్రై గంజాయి 2కిలోలు లభించినట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకాంర తుర్కపల్లిలోని ఓ ఫార్మా కంపెనీలో కురుమ నాగేశ్ (19) పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి నాలుగు రోజుల క్రితం చింతలపల్లి, నర్సీపట్నంలో గంజాయి అందాజ 2కిలోలను 7వేల రూపాయలకు కొనుగోలు చేశారని, దానిని తాను పని చేస్తున్న చుట్టూ పక్కల ప్రాంతంలో అమ్మాలని భావించినట్లు తెలిపారు. గంజాయిని విక్రయిస్తున్నట్లు నిందితుడు పోలీసుల విచారణలో తెలుపటంతో అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. అతని నుంచి 2కిలోల డ్రై గంజాయి, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనిలో సిఐ సుధీర్‌కుమార్‌తో పాటు ఎస్ఐలు వీరశేఖర్, రవికుమార్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.



శామీర్‌పేటలో బస్టాప్ చౌరస్తా వద్ద ఓ వ్యక్తి నుంచి గంజాయిని పట్టుకున్న వివరాలను తెలిపిన శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్, పాల్గొన్న ఎస్ఐలు వీరశేఖర్, రవికుమార్

# కెసిఆర్ ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధి

## శ్రీక్షేత్రగిరి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపిపి ఎల్లుబాయిబాబు



.శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,పలువురు ఎంపిటిసిలు క్షేత్రగిరి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 16, ప్రభాతవార్త**

శ్రీ క్షేత్రగిరి వేంకటేశ్వరస్వామిని జాతర సందర్భంగ సోమవారం శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు కూడ పాల్గొని దర్శించుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని మజీద్ పూర్ వైపున నుంచి ఎంపిపి, పలువురు ఎంపిటిసిలు,సర్పంచులు కూడ పాల్గొని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు ఎస్.అశోక్‌రెడ్డి, కె.అశోక్, ఎస్.ఇందిర, సర్పంచు ఎస్ మోహన్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు ఎ.రాజిరెడ్డి, డి.బాబు, పలువురు నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. శామీర్‌పేట మండలంలోని, మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు జాతరకు తరలివెళ్లి శ్రీస్వామివారిని దర్శించుకోవటం జరిగింది.

## మున్సిపాల్టీ పరిధిలో సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 16, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని తూంకుంట మున్సిపాల్టీలో నెలకొన్న సమస్యలను మున్సిపాల్టీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవటం లేదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో తూంకుంట మున్సిపాల్టీలోని గోగ్రీన్ ఎలిగెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. తూంకుంట మున్సిపాల్టీ మందాయిపల్లి రోడ్డులో అనురాగ్ అపార్ట్‌మెంట్ సమీపంలో గో గ్రీన్ అపార్ట్‌మెంట్ ఉందని, దీనిలో 25కుటుంబాల సామర్థ్యానికి 23కుటుంబాల నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ప్లాట్ నెంబరు 21, సర్వేనెంబు 98, సార్దన్ పార్కు ఎవెన్యూ, తూంకుంట, శామీర్‌పేట మండలం అని అన్నారు. తాము మున్సిపాల్టీ పరిధిలో ఉండి ఇంటిపన్నులు చెల్లిస్తున్నట్లు వంద శాతం చెల్లించినట్లు, మాకు మున్సిపాల్టీ నుంచి ఎలాంటి సహకారం లభించటం లేదన్నారు. వారానికి ఒక సారి చెత్తబండి వస్తుందని, రెండు వేలు,మూడు వేలు తీసుకుంటున్నారని, రోడ్లు కూడ సఫాయి కార్మికులు రారు చూడరని, శుభ్రం చేయరని అన్నారు. అపార్ట్‌మెంట్ రోడ్డు కూడ కంకర తేలి నడవరాకుండ ఉందని, వీధి దీపాలు కూడ లేవని, పరిసరాల్లోనూ పిచ్చిమొక్కలు ఉన్నట్లు వాటిని తొలగించే వారు లేరని అన్నారు. మున్సిపాల్టీ వారు స్థానిక కౌన్సిలర్ చెప్పే వరకు రామని అన టం ఎంత వరకు సబబు అని అన్నారు. మున్సిపాల్టీ అధికారులు, సిబ్బంది స్పందించి సమస్యలు పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయనతో పాటు పలువురు పాల్గొని వివరించారు. ఈ విషయంపై స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా

**చిన్నకోడూరు, జనవరి 16, ప్రభాతవార్త** : విద్యుత్‌శాఖలో వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర యునైటెడ్, ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గౌటే భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పెద్దకోడూరు సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఆర్‌సి సాధించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ధర్నాకు విద్యుత్ ఉద్యోగులు,మీటర్ రిడర్స్ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో రామ్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్, కృష్ణ, రాజేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్, హాస్టల్ నాన్ టీచింగ్ వర్కర్స్‌కు

## ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

మోడల్ స్కూల్, హాస్టల్ నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు విజయ శ్రీ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రగతిశీల మోడల్ స్కూల్, హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్(ఐఎఫ్‌టియు) సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాన్ టీచింగ్ వర్కర్స్‌కు పనిగంటల భారం తగ్గించాలన్నారు.నాన్ టీచింగ్ వర్కర్లకు జాబ్ చార్ట్ ప్రకటించడంతో పాటు హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రతి నెల సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. వీక్ ఆఫ్ అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెంటనే మోడ ల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలన్నారు. సమ స్యలను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు బాలుభాయి, భూలక్ష్మీ, కాశీనాథ్, కళ్యాణి, సుజాత, కనకతార, నాగజ్యోతి, స్వప్న, రజినీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శంభుదేవాలయ బ్రహ్మోత్సవాలు

**కొండపాక, జనవరి 16, ప్రభాతవార్త :** దుద్దెడలోని శ్రీ స్వయంభూ శంభుదేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల పుష్యబహుళ దశమి 17 నుండి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించటానికి ఆలయ పాలక మండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రారంభం రోజు మంగళవారం ఉదయం 9.45 నిమిషాలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యహావాచకం, అంకురార్పణ, మూల విరాట్ అభిషేకం, సాయంత్రం 4 గంటలకు శకటోత్సవం (బండ్లు తిరుగుట) ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి, రెండవ రోజు బుధవారం 18న ఉదయం 10 గంటల నుండి స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం, శంభు దేవునికి అన్నభిషేకం, మూల విరట్‌కు అలంకారం, లక్ష్మి గణపతి హోమం, నవగ్రహరుద్ర మన్య పాశుపత హవనం. మూడవ రోజు గురువారం సాయంత్రం 7.53 నిమిషాల నుండి దిష్టి కుంబాల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ నిర్వహించబడుతాయి. మూడవ రోజు గురువారం ఉదయం 9 గంటలకు స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం, ఉదయం 11.27 నిమిషాలకు మూల నక్షత్రయుక్త శుభ అభి జిత్ లగ్న పుష్పరాంశ సుముహూర్తమున శివ పార్వతుల కల్యాణ మహో త్సవం, అనంతరం అన్నదాన కార్యక్రమం, రాత్రి 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు 8 గంటలకు రథోత్సవం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడును.

## నిరంతరం సురక్షితమైన సేవలను పొందవచ్చు

నాగారం జనవరి16,ప్రభాతవార్త : కస్టమర్స్ కోసం విద్యుత్తు బిల్లుల చెల్లింపులను సరళీకృతం చేయడానికి తెలంగాణ సదరన్ అమేజాన్ పే ప్రకటించింది.ఈ అనుసంధానం ద్వారా టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ కస్టమర్స్ ఇప్పుడు ఎలాంటి కన్వీనియెన్స్ ఫిజు లేకుండా అమేజాన్ పేను ఉపయోగించి అమేజాన్ పై విద్యుత్తు బిల్లులను చెల్లించవచ్చు మరియు బిల్లులు చెల్లించడానికి వరుసలో నిలబడవలసిన ఇబ్బంది లేకుండా నిరంతరంగా సురక్షితంగా లావాదేవిలను అనుభవించవచ్చు ఇంకా తమ మొదటి బిల్లు చెల్లింపు పై వారు క్యాష్ బ్యాక్స్ మరియు తమ భవిష్య బిల్లు చెల్లింపులు పై ఉత్తేజభరితమైన రివార్డ్స్‌ను సంపాదించవచ్చుని వెల్లడించింది.

## పతంగులు ఎగురవేసిన ఎంపిపి

**మర్కుక్, జనవరి 16 (ప్రభాతవార్త):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని కొండపోచమ్మ రిజర్వాయర్‌పై ఎంపిపి పాండుగౌడ్ యువకులతో కలిసి పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో రైతుబంధుతో, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాపూర్ సర్పంచ్ గడ్డం ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు సుధాకర్, మేకల శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, భాస్కర్, లక్ష్మణ్, ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### -ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**ములుగు, జనవరి 16 (ప్రభాతవార్త):**

సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలోని అనంత పద్మనాభస్వామిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతపద్మనాభస్వామి ఆలయం కేరళ రాష్ట్రంలోనూ, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలోని ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో ఉండడం విశేషమన్నారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సర్పంచ్ యాదమ్మనరసింహరావు, ఎంపిటిసి కొన్యాల మమత బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడు సంక్రాంతి పండుగ రోజున అనంత పద్మనాభస్వామి జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఆలయానికి దాదాపు రెండుమూడు జిల్లాల భక్తులు పాల్గొని దర్శించుకుంటారని వారు తెలిపారు. జాతర కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, కుక్కల నరేష్‌గౌడ్, రైతు సమితి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు మాజీ ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, తారక సురేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



విజయం సాధించిన జిఎస్ఎం సుబ్బు టీం కు నగదు బహుమతిని, ట్రోఫీని అందజేస్తున్న సిఐ షేక్ లాల్ మధార్

## ముగిసిన సుల్తాన్ క్రికెట్ టోర్నమెంట్

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:** పట్టణంలో 8 రోజులుగా నిర్వహిస్తున్న సుల్తాన్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొనగా ఆటగాళ్ళు నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడ్డారు. ఆదివారం ఫైనల్‌కు చేరుకున్న సేవాలాల్, జిఎస్ఎం జట్లు ఇరుజట్లు పోటీ పడ్డాయి. ఈ పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన సేవాలాల్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన జిఎస్ఎం సుబ్బు జట్టు 7.3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 106 పరుగులు చేసి ఘనవిజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు సిఐ షేక్ లాల్ మధార్, 2వ స్థానంలో సేవాలాల్ టీం కు 16 వేల నగదు చెక్కుతో పాటు ట్రోఫిని అందించారు. ఘన విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచిన జిఎస్ఎం సుబ్బు జట్టుకు 32 వేల నగదు చెక్కుతో పాటు టోర్నమెంట్ ట్రోఫిని అందిజేశారు. ఈటోర్నమెంటన లోని విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన అనంతరం సిఐ షేక్ లాల్ మధార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలు ఓటములు సహజమేనని పేర్కొంటు ఓడిన వారు నిరాశ చెందకుండా అందులోని మెళుకువలు గుర్తించి ముందుకు సాగాలని అన్నారు.ఈ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అంతేగాక మానసిక ప్రశాంతత లబిస్తుందని అన్నారు. అంతేగాక శారీరక ధృఢత్వం కలిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని సిఐ షేక్ లాల్‌మధార్ సూచించారు.

## బాధితుడికి ఎల్‌ఓసి అందజేత

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో బాధితుడి సహాయార్థం రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి ఎల్‌ఓసి అందజేయడం జరిగింది.వెల్దుర్థి మండలంలోని మానేపల్లి గ్రామ సర్పంచ్ పోమప్ప ఆప్త మిత్రుడికి అత్యవసర చికిత్స నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయిలు మరియు లక్షా రూపాయిలు కలిసి మొత్తం 3 లక్షల 50 వేల ఎల్‌ఓసి నగదు చెక్కును రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి చేతుల మీదుగా నర్సాపూర్ మున్సిఫల్ కార్యాలయంలో అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుర్గప్పగారి సత్యంగౌడ్, ఎంపిటిసీ గుంజిరిప్రవీణ్, సుధాకర్‌రెడ్డి, అక్రమ్, మోహన్‌దాస్ గౌడ్ తదితరులున్నారు.

### క్షతగాత్రులను పరామర్శించిన సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని తిమ్మాపూర్ గేటు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన రాయిలా పూర్ గ్రామానికి చెందిన క్షత గాత్రులను నర్సాపూర్ పద్మజ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్రమహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించారు.తీవ్రంగా గాయపడిన వారికి సరియైన వైద్యం అందించాలని ఆమె ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్లు పూర్తిచేయాలి

### -ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి

**గజ్వేల్, జనవరి 16 (ప్రభాతవార్త):** ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు ప్రమోషన్లకు సిద్ధమబుతున్న సందర్భంలో గత 7 సంవత్సరాలుగా విద్యారంగంలో ప్రమోషన్లు లేక అనేక సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వం తీసుకునే విధివిధానాలలో ప్రమోషన్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీల వారికి మెరిట్ ఆధారంగా అడక్వెసీతో సంబంధం లేకుండా ప్రమోషన్లు ఇవ్వాలని ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 317 జిఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు, 13 జిల్లాల స్పౌస్ బాధితులకు మొదటగా ప్రాధాన్యత కల్పించి అనంతరం ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పరపల్లి నాగభూషణం, రాష్ట్ర మహిళా కార్యదర్శి బెల్లి శ్యామల, ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేబర్తి యాదగిరి



మన ఊరు మన బడి పనులను పరిశీలిస్తున్న డిఈఓ. రమేశ్‌కుమార్

## పాఠశాలలో అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలి

### డిఇవో రమేష్‌కుమార్

నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త: మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నారాయణపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రహారీ గోడ నిర్మాణ పనులతో పాటు నల్లాల ఏర్పాట్లు తదితర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రోటం పెద్దులుకు మిగిలి పోయిన పనులను వెంటనే పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన గంగారాం తండాను సందర్శించి బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని తండావాసులను కోరారు. తెలియజేసి విద్యయొక్క ఆశ్యకతను తండావాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి భైరవరెడ్డి, కాంట్రాక్టర్ రోటం పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పనిచేయని సిసి కెమెరాలు

**బెజ్జంకి, జనవరి 16, ప్రభాతవార్త :** నేరాలను అదుపు చేయడంతో పాటు నిందితులను గుర్తించడంలో ప్రధాన ఆయుధాలుగా పని చేసే సీసీ కెమెరాలు మండల వ్యాప్తంగా నిర్వహణ లోపంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పూర్తి స్థాయిలో పనిచేయకుండా నామ మాత్రంగానే స్థంభాలకు వేలాడుతున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో ఏర్పాటుచేసిన పది సీసీ కెమెరాల్లో కేవలం ఒకటి లేదా రెండు మాత్రమే పనిచేస్తున్నాయని ఏదైన అత్యవసర సమయంలో సీసీ పుటేజీ కావలంటే నోరు వెల్లబెట్టాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. సీసీ కెమెరాల నిర్వహణలో పోలీసుల బాధ్యత ఎంతుందో ప్రజాప్రతినిధుల బాధ్యత కూడా అంతే ఉంటుంది. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణలో ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అలాగే నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా అయా గ్రామాల్లో నిఇర్వహిస్తున్న కనువిప్పు కార్యక్రమంలో సీసీ కెమెరాల అవశ్యకత వాటి ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నా గ్రామ స్థాయిలో మాత్రం కనిపించడం లేదు. ఏదైనా ప్రమాదమో..దొంగతనమో మరేదైనా సంఘటన జరిగితే గుర్తించాల్సినటువంటి కెమెరాలు పనిచేయకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పని చేయని కెమెరాలను మరమ్మత్తు చేయడంతోపాటు కొత్త కెమెరాలను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పుణ్య క్షేత్రంగా వెలుగొందనున్న నర్సాపూర్ : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న అయ్యప్ప ఆలయ కమిటీ

**నర్సాపూర్, జనవరి 16, ప్రభాతవార్త:** అయ్యప్ప ఆలయ నిర్మాణంతో నర్సాపూర్ ప్రాంతం ఒక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో రూ. 25 లక్షల వ్యయంతో అయ్యప్ప దేవాలయ నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేయించడం జరిగింది.స్లాబ్ వేయించినందులకుగాను సోమవారం ఆలయ కమిటీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి స్థలం ఇచ్చిన శరత్‌చంద్రను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శాలూవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, శరత్‌చంద్ర, రమేశ్‌గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోళపల్లి టోల్‌గేట్ వద్ద వైద్య శిబిరం

**పెద్దశంకరంపేట, జనవరి 16 ప్రభాతవార్త:** రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా పెద్దశంకరంపేట మండలం కోళపల్లి టోల్‌గేట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు రోడ్డు భద్రతపై అవగాహన, రక్తదానం, వైద్య శిబిరం, కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు కేవీఆర్ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, డీఎస్పీ సైదులు హాజరవుతారన్నారు. ఈ శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్‌ఆగస్త్యను కలిసిన స్వామి పొన్నాల గౌరిశంకర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను కలిసిన సీనియర్ జర్నలిస్టు స్వామి పొన్నాల్ గౌరిశంకర్ సైకిల్‌యాత్ర నిర్వహించి కలుసుకున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 16, ప్రభాతవార్త**

తెలంగాణ వ్యాప్తంగ ప్రజాహితం సైకిల్ యాత్రను సీనియర్ జర్నలిస్టు స్వామి పొన్నాల్ గౌరిశంకర్ నిర్వహిస్తూ సోమవారం మేడ్చల్ జిల్లాకు చేరుకుని కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను కలిశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజల వద్దకు చేరవేస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జనజీవన స్రవంతిలో సంచరిస్తూ ప్రజాహిత సైకిల్‌యాత్రను నిర్వహించటం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ ప్రోత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగ ప్రజాహితం సైకిల్‌యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 33జిల్లాలో సైకిల్‌యాత్రను కొనసాగించటం జరుగుతుందన్నారు. లోకకల్యాణం కోసం జర్నలిస్టుల సంక్షేమం కోసం, సమస్యలను కూడ ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్లటానికి కృషి చేస్తున్నానని అన్నారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి జర్నలిస్టుల ఇళ్లస్థలం ఇవ్వాలని కోరటం జరిగిందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ సాదరంగ అనుకూలంగ స్పందించారని ఆయన తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని కూడ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ప్రజాహితం సైకిల్‌యాత్ర ద్వారా తీసుకవెళ్లటం జరుగుతుందని గౌరిశంకర్ వివరించారు.

## గీతకార్మికుల కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వేముల సుశీల కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. ఘణాపూర్ కల్లుగీత పారిశ్రామిక సహకారం సంఘం సభ్యులు వేముల ఔషపతి, బిక్షపతి, రవీందర్‌ల తల్లి సుశీల చనిపోవడంతో సంఘం ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. మృతురాలు సుశీల కుటుంబ సభ్యులను పరామర్శించి భర్త వేముల కిష్టయ్యకు ఆర్థికసాయాన్ని అందజేశారు. సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మయ్యగౌడ్, మాజీ అధ్యక్షులు తాటి కొండ మల్లేశ్ గౌడ్, సంఘ నాయకులు వేముల విక్రమ్‌గౌడ్, వేముల భాస్క ర్‌గౌడ్, దొంకెన రవీందర్‌గౌడ్, మద్ది సుధాకర్‌గౌడ్, వేముల జనార్దన్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు పదవులు



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:**

భారతరత్న బిఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతోనే ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ వర్గాలకు రాజకీయంగా పదవులు వస్తున్నాయని యంనంపేట్ గ్రామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోలగోని ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 92వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి యంనంపేట్ గౌడ సంఘం అధ్యక్షులు పి.ప్రభాకర్‌గౌడ్, సభ్యులు పి.వెంకట్‌స్వామిలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. జనవరి 12న రాజమాత జీజాబాయి 425వ జయంతి సందర్భంగా పీబీఐ సమన్వయకర్త అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్, జీజాబాయి సేవల ను ఆయన కొనియాడారు. క్రమశిక్షణ కల్గి ఉండి సమాజ హితం కోరే వారి దగ్గరకు దు:ఖ ం దరి చేరదని అంబేద్కర్ మాటలను భరత్‌కుమార్ సూక్తిగా చెప్పారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు తోక బాలయ్య, బండారు రాందాసు, ఇరిటం శ్రీనివాస్, మీసాల రాజేశ్‌కుమార్, బొడ్డు నర్సింగ్‌రావు, బి.సత్యనారాయణ, హరికృష్ణ, జంగయ్య, వెంకటేశ్వరరావు, గణేశ్‌గౌడ్, సురేశ , చందు, సర్వమ్, రాకేశ్, అనుష్, కార్తీక్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్జాపూర్ గ్రామంలో కబడ్డీ, క్రికెట్ పోటీలు

**హుస్నాబాద్, జనవరి 16, ప్రభాతవార్త**

మకరసంక్రాంతి పర్వదినం సందర్భంగా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో సోమవారం కబడ్డీతోపాటు క్రికెట్ పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందిచారు. యువతను ప్రోత్సహిస్తూ వారిలో నిగూఢమైన క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్వేశంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈ క్రీడలను నిర్వహించినట్లు నిర్వాహకులు బిఆర్ఎస్ నాయకులు పొన్నబోయిన శ్రీనివాస్ తరాల రమేష్ ఇనకొండ మల్లారెడ్డి, సూరంపెల్లి రమేష్, ఇటికాల సతీష్, శ్రీమంతుల శ్రీనివాస్, బదనాపురం తిరుపతిలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రథమస్థానంలో నిలిచి విజేతలైన వారికి 5వేల రూపాయల నగదు బహుమతిని అలాగే ద్వితీయస్థానంలో నిలిచిన విజేతకు 2500 రూపాయల బహుమతి,తృతీయస్థానంలో నిలిచిన విజేతకు 500రూపాయల నగు ప్రోత్సహకాన్ని అందచేసినట్లు వారు తెలిపారు.విజేతలైన వారిలో కబడ్డీ మొదటి విభాగంలో జీల అన్వేష్‌టీంను వరించగా ద్వితీయబహుమతిని ఇటికాల సతీష్‌టీం, కబడ్డీ జూనియర్ విభాగంలో ప్రథమబహుమతిని పొన్నబోయిన సాయిటీం,ద్వితీయబహుమతి బండి రాహుల్‌టీం,క్రికెట్‌విభాగంలో 4 వేల రూపాయలు గడ్డం ప్రభాకర్‌టీం సాధించగా ద్వితీయబహుమతి 2 వేల రూపాయలు శ్రీమంతుల శ్రీనివాస్‌టీం దక్కించుకుంది. జూనియర్ కబడ్డీ విభాగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పుట్ట రిషికేశ్వర్‌కు 600 రూపాయల ప్రత్యేక బహుమతిగా నగదును అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లతమహేందర్, మాజీసర్పంచ్ బండి రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ గొర్ల వీరన్న యాదవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



మీర్జాపూర్ గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్ పోటీల్లో పాల్గొన్న యువకులు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**దోమ జనవరి 16 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఉదన్‌రావు పల్లి గ్రామానికి చెందిన గోపాల్‌గారి పెంటమ్మ అనారోగ్యంతో మృతిచెందింది.విషయం తెలుసుకున్న పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సోమవారం అనుచరులను పంపించి కుటుంబసభ్యులను పరామర్శింపజేశారు.అనంతరం మృతురాలి కుటుంబసభ్యులకుగొల్ల శ్రీనివాస్, మైనుద్దీన్ ద్వారా అంత్యక్రియలకు 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఇదే విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డిజిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తన అనుచరులను పంపించి కుటుంబసభ్యులను పరామర్శింపజేశారు.మృతురాలి అంత్యక్రియల కోసం గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్,పాఠశాల చైర్మెన్ గౌస్ ద్వారా 5000 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.కిష్టపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి వెంకటమ్మ ఆపరేషన్‌ల కోసం 5000 వేలు, అదే గ్రామానికి చెందిన సంగెపు రాంచంద్రయ్య పక్షవాతంతోమూలన పడటంతో 5000 వేలు డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. క్రిష్ణారెడ్డి, పాల్గోన్నారు.


IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE LB NAGAR, RANGAREDDY DISTRICT
OP NO. 635 OF 2022

Between:
Girija Maraka @ Girja Nemuru, W/o Maraka Mallikarjuna Rao, R/o: 9-100/2-3, Sri Laxmi Ganapati Colony, Tattiannaram, Bandlaguda, Nagole, Rangareddy-District. ...Petitioner
Vs
All Concerned ...Respondents
To,
The Respondents,
All concerned
Please take that the above named petitioner has filed GWOP seeking the petitioner to alienate the petition schedule property i.e. plot no.41 northern part, admeasuring 68.00 square yards and plot no.42 southern part admeasuring 68.00 square yards, total extent admeasuring 136.00 square yards out of 200.00 square yards out of the layout consisting of survey no 76/A/AA, situated at tattiannaram village, pedda amberpet nagar panchayat hayathnagar mandal, ranga reddy district, to transfer the property of minors namely Maraka Manvik, Maraka Dhanush in favour of the petitioner. All Concerned before the Hon'ble Principal District Judge, Ranga Reddy Dist, at L.B Nagar. The said petition was posted on 01-02-2023 at 10.30am in person or through an advocate for any objections from all concerned. That incase of no objections is received before the above said Hon'ble Court, the matter will be decided in accordance with law.

SCHEDULE PROPERTY
All that the Plot no.41 northern part, admeasuring 68.00 square yards and plot no.42 southern part admeasuring 68.00 square yards, total extent admeasuring 136.00 square yards out of 200.00 square yards out of the layout consisting of survey no 76/A/AA, situated at tattiannaram village, pedda amberpet nagar panchayat hayathnagar mandal, ranga reddy district, bounded by: NORTH: plot no.42 northern part, SOUTH: plot no.41 southern part, EAST: 30 wide road, WEST: neighbour's land.
By order of the Court
G. ARVIND, Advocate,
3-6, West Marredpally,
Hyderabad-500026, Telangana

## గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం



శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి జనవరి16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామం పరిధిలోని ఇస్రాయి పల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 3వేల రూపాయలను,రెండోవ బహుమతిగా 2వేల రూపాయలను శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బోసు వెంకటయ్య,మండల కృష్ణయ్య,జంగయ్య,వెంకటయ్య, మచ్చేందర్,గురువయ్య,గిరి,సుల్తాన్,ఇస్రాయిపల్లి,గ్రామ యువకులు రాజు కిరణ్,శ్రీను,శ్రీశైలం,ప్రసాద్, నరేష్,మహేష్, వెంకటేష్, రవి,అంజి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

**అంతారం గ్రామంలో :** మండల పరిధిలోని అంతారం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఏపిఎల్ 9 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఎల్ శ్రీనివాస్ యాదవ్ బహుమతులు అందజేశారు.మొదటి బహుమతిగా 10వేల 016 రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో చీమర్ల అర్జున్ రెడ్డి,అంతారం గ్రామ నాయకులు సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, మాజీ సర్పంచ్ చంద్రయ్య యాదవ్,నరేష్ గౌడ్,శ్రీను,వెంకటయ్య, యాదగిరి,మహేష్,అంతారం క్రికెట్ ఆర్గనైజర్స్ తిరుపతి ,నరసింహ గౌడ్,కృష్ణ,కుమార్, క్రీడాకారులు,యువకులు, పాల్గొన్నారు

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామపంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్‌పల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 బహుమతులను అందజేశారు.మెదక్‌పల్లి సూపర్ కింగ్స్ టీంకు మొదటి బహుమతి 10వేల రూపాయలు షీల్డ్ ,రెండో బహుమతి మెదక్‌పల్లి ఇండియన్స్ టీంకి 5వేల రూపాయలను షీల్డ్ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా క్రికెట్ గ్రౌండ్ మెయింటెనెన్స్ కింద 10వేల రూపాయలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గౌరుపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్,ఈశ్వర్ విష్ణు గౌడ్,తిరుపతయ్య, యువకులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దినకర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**తలకొండపల్లి జనవరి16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని ఆల్రకుంట తండాకు చెందిన మాజీ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేనావత్ దశరథ్ నాయక్ తల్లి నేనావత్ జమైకా ఇటీవల మృతి చెందారు.ఆమె దిశదినకర్మను ఆల్రకుంట తండా ఆమె స్వగృహంలో శనివారం ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మాజీ ఎంపిపి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్‌లు నేనావత్ ఈశ్వర్ నాయక్,కించ హైమావతి రమేష్,జయమ్మ వెంకటయ్య,ఆమనగల్ మండలం మేడిగడ్డ తండా సర్పంచ్ అమర్ సింగ్ ముఖ్యఅతిథులు హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె పెద్ద కుమారుడు నేనావత్ గుండె నాయక్ స్వగృహంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శిరిష కృష్ణయ్య,బిఆర్ఎస్ నాయకులు,ఉప సర్పంచ్ శేష నాయక్,కృష్ణయ్య,బీమ్లాల్ నాయక్, జంగయ్య,కిషన్ నాయక్,చక్రి నాయక్,రాములు నాయక్,పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యమే గౌతమి ఫౌండేషన్ లక్ష్యం



మంగళపల్లిలో గౌతమి ఫౌండేషన్ లోగోను ప్రారంభిస్తున్న రిటైర్డు ఐఏఎస్ మురళి, చిత్రంలో ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొప్పు కృష్ణ

**ఆమనగల్లు, జనవరి16, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగం, ఓటు హక్కు వినియోగంపై ప్రజా చైతన్య కార్యక్రమాలను ఉద్యమంగా చేపడుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని గౌతమి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొప్పు కృష్ణ ఎల్ఎల్‌బి అన్నారు. 75ఏళ్ళ స్వతంత్ర్య భారతావనిలో రాజ్యాంగం, ఓటు విలువ గురించి ప్రజలకు నేటికి అవగాహన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం గురించి పూర్తి అవగాహన కల్గి ఉంటేనే దక్కవలసిన హక్కులు దరి చేరుతాయని ఆయన వివరించారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో గౌతమి ఫౌండేషన్ ఆవిర్భవించింది. ఫౌండేషన్ ఆవిర్భావానికి ముఖ్య అతిథులుగా ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ గారు విచ్చేసి ఫౌండేషన్ ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిని రాఘవేందర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి జగన్, ప్రైవేటు లెక్చరర్ పెరుమాళ్ళ కృష్ణ, పృధ్వీరాజ్, ఎరోళ్ళ రాఘవేందర్, కొప్పు సాయికుమార్, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, చింతలపల్లి యాదయ్య, కలకొండ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, కంబాలపల్లి పరమేశ్, చెన్నంపల్లి సర్పంచ్ పబ్బతి శ్రీనులు హాజరైనారు. ఈసంధర్భంగా రిటైర్డు ఐఏఎస్ మురళి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల ప్రజలకు అవగాహన ఉండవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న లక్షల కోట్ల బడ్జెట్‌లు సామాన్యునికి ఎంతవరకు దోహదపడుతున్నాయని ప్రశ్నించారు. భారత ప్రజాస్వామ్యంలో మంచి నాయకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం మనకు ఓటు హక్కును కల్పించిందని దాని విలువలు కాపాడుకోవలసిన అవసరం ప్రతి భారతీయునిపై ఉందని మురళి సూచించారు. మంచి నాయకుడు ఎన్నికైతేనే రాజ్యాం ఫలాలు సామాన్యుడికి దక్కుతాయన్నారు. భారత రాజ్యాంగంపై అవగాహన, ఓటు హక్కు విలువలు ప్రజలకు తెలియపరిచేందుకు పురుడు పోసుకున్న గౌతమి ఫౌండేషన్ ఆశయం గొప్పదని, ఫౌండేషన్ ఆశయం అందరి మద్దతు ఇవ్వాలని సూచించారు.

## ఇంటింటా ఆనందసిరులు వెల్లివిరియాలు

### -సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మహిళప్రజాప్రతినిధులు

**నందిగామ జనవరి16,ప్రభాతవార్త :**

నందిగామ మండలంలో మూడు రోజుల పాటు జరిగిన సంక్రాంతి వేడుకలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.మకర సంక్రాంతితో ఉత్తరాయణం మొదలైన పుణ్యకాలానికి ఆరంభసూచికగా మహిళలు సంక్రాంతి ముగ్గులు వేసి ఆహ్వానం పలికారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిభింబిమైన సంక్రాంతి పర్వదినం ప్రతి ఇంటా ఆనందసిరులు వెల్లివిరియాలని పలువురు మహిళ ప్రజాప్రతినిధులు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగురేఖలు పూయించాలని డిసిసిబి డైరెక్టర్,మేకగూడ సింగిల్ విండో చైర్మన్ కంకంటి మంజులారెడ్డి,ఎంపిపి ఎం.ప్రియాంక,వెంకమ్మ గూడ సర్పంచ్ బుయ్యనీ రజనీత,చెగూరు సర్పంచ్ మామిళ్ల సంతోష, మొదళ్లగూడ సర్పంచ్ ఎన్.ఉమా ,బుగ్గోని గూడ సర్పంచ్ బండి నీలమ్మ,తదితరులు కొరుకున్నారు.

# ఘనంగా సంక్రాంతి పండుగ



జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న చిన్నారి



ఇంటి ముందు ముగ్గు వేస్తున్న యువతి



ముగ్గులు వేస్తున్న మహిళలు



షాబాద్‌లో ముగ్గు వేస్తున్న చిన్నారి హర్షితగుప్త



ముగ్గులు వేస్తున్న మహిళలు

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సర్వదినాన్ని ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. గ్రామాల్లోని మహిళలు తమ ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి సుందరంగ తయారు చేశారు. పిండి వంటలు, బోగి మంటలు వేసుకుని అనందతంతో పండుగ జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను బోగి, సంక్రాంతి, కనుమ పండుగను ప్రజలు సంబురాల మద్య జరుపుకున్నారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్, జనవరి 16, ప్రభాతవార్త:** గ్రామాల్లో కుటుంబ సభ్యులతో కలిసి కుటుంబ సమేతంగా మూడు రోజుల పాటు ఇంటిల్లిపాది జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ. ప్రతి ఏటా రైతులు తాము కష్టించి పండించిన పంటలు ఇళ్లకు చేరుకుంటాయి. రైతులు ఆనందంతో పండుగ జరుపుకుంటారు. తమ తోబుట్టువులను, ఆడపడుచులను ఇళ్లకు ఆహ్వానించి అందరితో కలిసి బోగి మంటలతో ప్రారంభమై కనుమ వేడుకలతో పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువతులు, ఆడపడుచులు తమ ఇండ్ల ముందు రంగు రంగులతో ముగ్గులు వేస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పాలు పొంగించడం, బెల్లంతో అన్నం చేసి దేవుడికి నైవేధ్యం చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. సంక్రాంతి పండుగకు ప్రత్యేకక ఆకర్షణగా నిలిచేది గంగిరెద్దుల సందడి. పూర్వ కాలంలో గంగిరెద్దుల సందడితో పండుగ వాతావరణం మొదలయ్యేది. సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకూడదనే ఉద్దేశంతో కొన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా గంగిరెద్దులను తెచ్చి సందడి చేస్తూ పండుగ విశిష్టితను చాటి చెబుతున్నారు. కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మూడు రోజుల పాటు జరుపుకునే మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో ఆహ్లాదకరమైన పండుగ వాతావరణం నెలకొంది. ఆడపడుచులు రంగు రంగులతో రంగవల్లులను అలంకరించి ముచ్చట గొలిపే గొబ్బెమ్మలను పేర్చి ఇళ్లలో పాలు పొంగించుకున్నారు. వివిధ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువతులకు ముగ్గుల పోటీలను నిర్వహించిన గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రత్యేకంగా చిన్నారులు గాలి పటాలు ఎగురవేస్తూ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇళ్లలో కుటుంబ సభ్యులతో పండుగ వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. మైసిగండి మైసమ్మ దేవాలయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. మొదటి రోజు బోగి మంటలు వేసుకోగా, రెండవ రోజు గాలి పటాలు ఎగురవేశారు. మూడవ రోజు ప్రతి ముందు రంగు రంగుల అందమైన ముగ్గులు వేశారు. ఆడపడుచులు, అల్లుళ్ళు, బంధువులతో పండగ వాతావరణంతో సందడి నెలకొంది. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా గాలి పటాలను ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పండాలని రైతులు భగవంతున్ని కోరుకున్నారు.

**శంకర్‌పల్లి మండలంలో**

**శంకర్‌పల్లి, జనవరి 16, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండల కేంద్రంలో జోరుగా సంక్రాంతి పండుగ సంబరాలు శంకర్‌పల్లి, చుట్టుపక్కల గ్రామాల్లో ఈ సంవత్సరం సంక్రాంతి కనుమ పండుగలను ప్రజాలందరూ సుఖసంతోషాలతో ఆనందోస్తాలతో జరుపుకున్నారు. ముఖ్యంగా మహిళలు సంక్రాంతి రోజు కనుమ పండుగ రోజు ఇంటి ముంగట రంగురంగుల హరివిల్లుల ముగ్గులను వేసి ప్రతి ఇల్లు కూడా ఒక బృందావనంలో కనిపించేలాగా మహిళలందరూ ఆనందోస్తాలతో సంక్రాంతిసంబరాలు జరుపుకున్నారు. పండుగ రోజు గొబ్బెమ్మలు పూలతో పూజలు జరిపి ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంక్రాంతికి అన్ని పంటలు బాగా పండాలని రైతులందరూ సంతోషండా ఉండాలని భావిస్తూ అలాగే యువకులు చిన్నారులు కేరింతలు కొడుతూ ప్రతి గల్లీ గల్లీలో పిల్లల మీద పతంగులు ఎగురవేస్తూ పాటల్లో మునిగి తేలుతూ పండుగ వాతావరణం మరింత రంజుగా జోరుగా హూషారుగా ఎంజాయ్ చేశారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జనవరి16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని హనుమాన్ నవ దేవాలయ ఆవరణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ వెల్జాల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు వివిధ రంగులతో రకరకాల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు.విజయ్‌తాగ గెలుపొందిన వారితో పాటు ముగ్గులు వేసిన వారందరికి సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి వాసవి క్లబ్ అధ్యక్షుడు కూన శ్రీనివాసులు,కార్యదర్శి ఎస్ శ్రీనివాసులు,కోశాధికారి చంద్రశేఖర్‌లు బహుమతులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్,గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,విజయ్ కుమార్,విష్ణువర్ధన్,భాస్కర్ గుప్తా,పోల గోపాల కృష్ణ,చెన్నయ్య,ఈశ్వరయ్య,వెంకట్‌రెడ్డి,రాజేందర్ రెడ్డి, లింగం,శ్రీనుగౌడ్,ఆంజనేయులు, సింహ్మయ్య, పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో**

**కొత్తూర్, జనవరి 16, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక కేంద్రంలో ప్రజలు సంక్రాంతి, కనుమ పండుగలను అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. శనివానం నాటి నుండే దాదాపుగా పురపాలిక ప్రాంత పరిధిలోని ప్రజలందరి గృహాలు బంధువులతో కలకలలాడాయి. సంక్రాంతి ఉదయానే తమ ఇంటి ముంగిళ్లలో పలు రకాల రంగులతో రకరకాల అందమైన ముగ్గులు వేసి అందులో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు పెట్టి నవధాన్యాలు, పసుపు, కుంకుమలు, గరికలతో ఎంతో అందంగా అలంకరించుకున్నారు. పిల్లలు, మహిళలు, యువతీ,యువకులు అందరూ కలిసి రంగురంగుల ఆకర్షణీయమైన పలు రూపాల గాలి పటాలను ఆకాలంలో ఎగురవేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. అలాగే కనుమ పండుగ రోజు కూడా అందరి ముంగిళ్ల రథం ముగ్గులతో కలకలాడాయి. గాలిపటాలను ఎగురవేస్తూ రకరకాల రుచికరమైన బోజనాలను వండుకుని తమ కుటుంబ సభ్యులతో పాటు ఇంటికి వచ్చిన బంధువులు స్నేహితులతో కలిసి ఎంతో ఆనందంగా గడిపారు.

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, జనవరి 16, (ప్రభాతవార్త) :** సంక్రాంతి సంబరాలను మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు వారి వారి ఇండ్ల ముందు పోటా పోటీగా ముగ్గులు వేసి రంగులు నింపారు. యువకులు గ్రామ శివారులోని ఖాళీ, ప్రదేశాలకు వెళ్లి పోటా పోటీగా గాలి పటాలను వదిలారు. మరి కొంత మంది క్రికెట్ ఆటలను ఆడుకున్నారు. ప్రతి ఇంట్లో రకరకాల పిండి వంటలను చేసుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు బంధుమిత్రులు రావడంతో సందడి సందడిగా కన్పించాయి. సోమవారం కనుమ పండుగ సందర్భంగా మాంసపు దుకాణాలు, వైన్స్ షాపులు జనంతో కిటకిటలాడాయి. తాము సాగు చేసిన పంటలన్ని ఇండ్లలోకి చేరటంతో రైతులు, ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, జనవరి 16, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పండుగ అయిన సంక్రాంతి పండగకు 5 రోజుల పాటు సెలవులు రావడంతో విధ్య, ఉద్యోగ రీత్యా వివిధ పట్టణాల్లో ఉంటున్న గ్రామస్థులు గ్రామానికి చేరుకోవడంతో ఊరిలో పండగ వాతావరణం నెలకొంది. ఆదివారం సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామస్థులంతా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టు తమ వాహనాలను, ఎడ్ల బండ్లను తిప్పి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు వాహనాలను, ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా ముస్తాబు చేసి ఆలయానికి తరలించారు. ఈ వేడులకను చూసేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు అక్కడికీ చేరుకోవడంతో ఆహ్లాదవాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మహిళలు తమ తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అదేవిధంగా సంక్రాంతి పండగకు ప్రతీకగా నిలిచిన గాలిపటాలను యువకులు ఎంతో సంతోషంగా ఎగరవేసి పోటాపోటీలు పెట్టుకున్నారు. ఈ వేడుకలను చూసిన గ్రామపెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీరమేష్, గ్రామ పెద్దలు మాధవరెడ్డి, అంజన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, పి.నర్సింహులు, పి.లక్ష్మయ్య, విజేందర్‌రెడ్డి గ్రామస్థులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**సంక్రాంతి సంబురాల్లో**
**జడ్పీటీసీ తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి**

సంక్రాంతి పండగను పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు వైభవంగా సంబరాలు జరుపు కున్నారు. ముఖ్యంగా కేశంపేట మండల జడ్పీటీసీ తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి దంపతులు తమ ఇంటిపై స్వయం గా గాలిపటాలను ఎగరవేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె స్థానిక మీడియాతో మాట్లాడుతూ... సంక్రాం తి పండగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకున్నారని, నియోకవర్గంలోని ప్రజలం తా అష్టాఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాన స్ఫుస్ఫూర్తిగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మహిళల రంగురంగుల ముగ్గులు, యువకుల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకు న్నాయని ఆమె అన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న శ్రీనివాస్ యాదవ్



ముగ్గులు వేస్తున్న మహిళ



ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేస్తున్న మహిళలు



గాలిపటం ఎగరవేస్తున్న జడ్పీటీసీ దంపతులు



దేవాలయం వద్ద ఎడ్ల బండ్లను తిప్పుతున్న యువకులు. తదితరులు.

# అలుపెరుగని రాజకీయ యోధుడు సూదిని జైపాల్‌రెడ్డి

**మాడ్గుల, జనవరి 16, ప్రభాతవార్త:**

ఓ తార నేల రాలింది. ఓ దిగ్గజం దివికేగింది. ఓ పెద్ద దిక్కు మనందరిని వదిలేసి తన దిక్కు తాను వెళ్లిపోయింది. ఓ గళం మూగబోయింది. ఓ భరోసా బావురుమంది. సునిశిత పరిశీలన... సుదీర్ఘ రాజకీయానుభవం... సుతిమెత్తని హృదయం... అయినా సూటి దనం.. అపర మేధావితనం.. అయినా అత్యంతగా ఒదిగిపోయే గుణం. ధీశాలి... వినయ విధేయ శీలి. సంక్లిష్ట రాజకీయాలనే కాదు... వ్యక్తిగత వ్యవహారాల్లోను... దేనికదే... విడమరచి, వివరించే అందరికి అత్యంత అభిమానధునుడు సూదిని జైపాల్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను మాడ్గుల మండల కేంద్రంలోని జయప్రకాష్‌నగర్ కాలనీలో జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపీపీ అన్నపాక జంగయ్య, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాడ్గుల సర్పంచ్ అంబాల జంగయ్యగౌడ్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కలకొండ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మాడ్గుల ఎంపీటీసీ కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మీ లక్ష్మయ్య, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీలు దేవయ్య, నాగిళ్ల యాదయ్యగౌడ్, ముక్తాల కృష్ణయ్య, రేవంత్‌రెడ్డి మిత్ర మండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్, నాయకులు శ్రీకాంత్, తిరుమలాచారి, ప్రవీణ్, రామచంద్రి, శ్రీశైలంగౌడ్, శ్రీకాంత్, శివ, కిరణ్, దండు వెంకటయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.



సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

# మేకగూడ ప్రీమియర్ లీగ్-3 విజేత హైదరాబాద్ జట్టు

### -విజేతలకు బహుమతులు అందజేసిన ప్రముఖులు

**నందిగామ జనవరి16,ప్రభాతవార్త :**

నందిగామ మండలం మేకగూడలో జరిగిన ఎంపిఎల్-త్రీ క్రికెట్ విజేతగా హైదరాబాద్ జట్టు విన్నర్ ట్రోఫీతో పాటు రూ.21వేలు నగదు దక్కించుకుంది.రన్నర్‌గా పంజాబ్ ఎలెవన్ రన్నర్‌కప్‌తో పాటు రూ.15 వేలు నగదుతో సరిపెట్టుకుంది.ఎంపిఎల్-3 సీజన్ మ్యాచ్‌లో 8 టీంలు పాల్గొన్నాయి.వారం రోజుల పాటు కోనసాగిన ఈ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు-పంజాబ్ ఎలెవన్ జట్లు ఫైనల్‌కు చెరుకున్నాయి.ఆదివారం మకర సంక్రాంతి రోజున ఆహ్లాదకర వాతావరణంలో ఉల్లాసభరితంగా,ఉత్సాహభరితంగా ఇరు జట్లు నువ్వానేనా రీతిలో తలపడ్డాయి.ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు బౌలింగ్‌లో,బ్యాటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచ విన్నర్‌గా నిలిచింది.ఈ టోర్నిలో శివప్రసాద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైయ్యారు.విజేతలకు మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి,మేకగూడ సింగిల్ విండో చైర్మన్,డిసిసిబి డైరెక్టర్ కంకంటి వంజులారెడ్డి,ఎంపిటిసి రమావత్ రాజు నాయక్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,గోపాల్ రెడ్డి,సూక్యానాయక్‌లు బహుమతులను అందజేశారు.క్రీడలు యువకుల మధ్య ఐక్యతకు దోహదపడుతాయని,ఆటలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినప్పుడే ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారని పలువురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు.టోర్నమెంట్‌ను ప్రశాంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు రాజేష్ నాయక్,శివలింగం,కృష్ణ ముదిరాజ్‌లను ప్రత్యేకంగా ప్రశంసించారు.పండుగ వాతావరణంలో సాగిన ఫైనల్ మ్యాచ్‌కు సహకరించిన క్రీడాకారులకు గ్రామ యువకులను గ్రామ ప్రముఖులు అభినందించారు.ఈ వేడుకల్లో వెంకటేష్ యాదవ్,మోహన్,మరిపల్లి నరేష్,ఎన్నం రవిందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



ఎంపిఎల్ విన్నర్ కప్‌ను అందజేస్తున్న గ్రామ ప్రముఖులు

## యువకులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు



**తలకొండపల్లి జనవరి16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి ,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు కబడ్డీ , వాలీబాల్ పోటీలు నిర్వహించారు.రెండు ఆటలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతులు 5వేల రూపాయలు,రెండువ బహుమతులు రూ.2500లను సర్పంచ్,ఎంపిపి బహుకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యువత అన్ని రంగాలలో ముందుండాలని యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏది లేదని కోరారు.ఇందులో పవన్ టీమ్ ,టీల్లు టీమ్ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రమౌళి,మీర్‌పేట్ కార్పొరేటర్ భిక్షపతి చారి,మాజీ ఉప సర్పంచ్ మల్లేష్,నాయకులు వాటం వెంకటేష్,యాదయ్య,మనోహర్,రవి,రమేష్,యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువలా గోదాదేవి కళ్యాణం

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌లో ఆదివారం శ్రీగోదాదేవి కళ్యాణోత్సవం కన్నులపండువలా జరిగింది. సంక్రాతి పర్వదినం రోజు శ్రీఆండాల్ మన్నార్‌రంగనాయకస్వామి ఆలయ ఆవరణలోని మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారి కల్యాణం జరిపించారు. దరున్మాస ముగింపు సందర్భంగా శ్రీగోదాదేవి, రంగనాయకస్వామిల ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చారణాల మద య కళ్యాణం ఘనంగా జరిగింది. పలువురు దంపతులు విచ్చేసిస్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకున్నారు. మండలం నుంచే గాక హైద్రాబాద్‌కు చెందిన భక్తులు విచ్చేసి గోవిందనామ స్మరణతో పాల్గొ ని కళ్యాణం తిలకించారు. ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. యాదాద్రి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి గీతారెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణాన్ని తిలకించారు. ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించగా భక్తులు సేవలో పాల్గొన్నారు. ఆలయంలో గత నెలరోజులుగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలు ముగిసాయి.



ఎదులాబాద్‌లో గోదా కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## వాలీబాల్ విజేతలకు బహుమతి ప్రదానం



విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

**కొత్తూర్, జనవరి 16, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు రాత్రితో ముగిసాయి. టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి ట్రోఫీని అందజేశారు. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొనగా అందులో ఆరెంజ్ ఆర్మీ టీం విజేతగా నిలువగా ప్రథమ బహుమతి ట్రోఫీతో పాటు రూ.12వేలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి జట్లకు అందజేశారు. రన్నగా నిలిచిన గ్రీన్ టీం ద్వితీయ బహుమతి ట్రోఫితో పాటు రూ.6వేలు రాంచెందర్ నాయక్ అందజేశారు. అనంతరం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.... క్రీడల వల్ల కొత్త పరియాల ఏర్పాటుతో పాటు సామాజిక సంబంధాలను విస్తరించుకోవడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. అదేవిధంగా క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు ఆటను ఆస్వాదించాలని తెలిపారు. ఇటువంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని నిర్వహన వల్ల గ్రామీణస్థాయిలో ఉన్న మట్టిలోని మాణిక్యాల వంటి క్రీడాకారులను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. యువత క్రీడలు ఆడడం వల్ల శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసంతో ఉండడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ పాషా, రవీందర్‌రెడ్డి, వద్దే వెంకటయ్య, జాఫర్, తిరుపతిరెడ్డి, ఖాజా, నరేందర్‌రెడ్డి, యాదయ్య, రామచంద్రారెడ్డి, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

**మర్పల్లి మండల ఎంపిటీసీల సంఘం అధ్యక్షుడిగా రవీందర్**

**మర్పల్లి జనవరి 16 ప్రభాతవార్త :**
మర్పల్లి మండల ఎంపిటీసీల సంఘం నూతన అధ్యక్షులునిగా పంచలింగాల్ ఎంపిటీసి రవీందర్ ఎనికైనారు. రవీందర్ మాట్లాడుతూ 14మంది ఎంపిటీసిలుండగా 8మంది ఎంపిటసీలు తనకు మద్దతు పలికి ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే అందరి సహకారంతో అబివృద్ది చేస్తామన్నారు.

## క్షేత్రగిరి గుట్టపై భక్తులకు అన్నదానం



భోజనాన్ని వడ్డిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ , జనవరి 16. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గుట్టపై క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతరలో భక్తులకు మేడ్చల్ మాజీ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ తనయుడు, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ మణికంఠ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభించి పలువురికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎంపిటిసి ప్రవీణ్ పటేల్



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ప్రవీన్ పటేల్

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త:**
సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఇందూరు యంపిటిసి ప్రవీణ్ పటేల్ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పెద్దేముల్ మండలం ఇందూరు గ్రామానికి చెందిన కమ్మరి నారాయణకు రూ.1 లక్షా రూపాయిల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రవీన్‌పటేల్ అందజేసారు. ఈ సందర్బంగా యంపిటిసి ప్రవీన్ పటేల్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమవుతున్నాయని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ ఎంతో కృషిచేస్తోందని అన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తట్టెపల్లి సొసైటి డైరెక్టర్ ఎస్.మొగులప్ప, మాజీ యంపిటిసి కుర్వ బాల్‌రాజ్, సీనియర్ నాయకులు బందెప్ప, వడ్డె రాజు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొట్టడంతో గొర్రెలు మృతి

**దోమజనవరి 16 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బాస్పల్లి గ్రామానికి చెందిన కురువ రవి తన గొర్రెలనుపొలాల్లో మెపుకొని ఇంటికి తిరిగి వస్తున్నాడు. సాయంత్రం వేళలలో బాస్పల్లి, మహబుబ్‌నగర్ మెన్‌రోడ్డుపై కుల్కచర్ల మండలం ఘనాపూర్ గ్రామానికి చెందిన యువకుడు తన ద్విచక్రవాహనంతో అతివేగంతో రోడ్డుపై వస్తున్న గొర్రెలను ఢికొట్టారు. దింతో 8 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందినట్లు బాధితుడు గొర్రెల యజమాని రవి తెలిపాడు. నష్టపరిహారం అందించాలని బాధితుడు కోరుతున్నాడు.



మృతి చెందిన గొర్రెలు

## ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకే హాత్ సే హాత్ జోడోయాత్ర

**-టిపిసిసి కార్యవర్గ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్**



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, జనవరి16, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్ళేందుకే హాత్ సే హాత్ జోడోయాత్రను కాంగ్రెస్‌పార్టీ ప్రారంభిస్తుందని టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జనవరి 26న యాత్ర ప్రారంభమవుతుందని, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు యాత్రలో పాల్గొని గడప గడపకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యాలను ప్రజలకు వివరిస్తుందని ఆయన వివరించారు. రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్రకు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రెండు నెలలపాటు దేశ వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడోయాత్రలో కొనసాగుతుందని, దేశవ్యాప్తంగా ఉన్న 2.5లక్షల గ్రామపంచాయతీలు, 6లక్షల గ్రామాలు, 10లక్షల పైగా పోలింగ్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్‌పార్టీ యాత్ర చేపడుతున్నట్లు ఆయన వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిక్యనాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు పట్టణంలో హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమంపై కాంగ్రెస్‌పార్టీ శ్రేణులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు మండల అధ్యక్షుడు రాములు, కడ్తాల మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్యనాయక్‌లు అధ్యక్షతన పార్టీ సమావేశం ఏర్పాటు చేయగా పార్టీ సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు హాజరైనారు. ఈమేరకు పట్టణంలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్‌పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయిళ్ళ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయన్నారు. అడ్డగోలుగా పెరుగుతున్న చమురు ధరలతో నిత్యవసర వస్తువులు సామాన్యుడికి భారంగా మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు తొత్తులుగా మారిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు ధారదత్తం చేస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పాలన గాడి తప్పిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాక్షేత్రంలోకి రాకుండా ప్రజా సమస్యలను ఎలా తీరుస్తాడని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడుతారని విమర్శించారు. రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో యాత్ర విజయవంతం కావడం హర్షించదగినదన్నారు. ఈమేరకు జనవరి 26నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టి ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో ప్రతి గడకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కరపత్రాల ద్వారా చేరవేస్తామన్నారు. యాత్రలో ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయిళ్ళ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయిళ్ళ సూచించారు. అనంతరం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్లు టౌన్ ప్రెసిడెంట్ వస్పుల మానయ్య, ఎంఏ ఖలీల్, వస్పుల శ్రీశైలం, ఎంఏ హలీమ్, కొండల్‌రెడ్డి, రాఘవేందర్, కొప్పు రాఘవేందర్, వస్పుల శ్రీకాంత్, హీరాసింగ్, జవహర్‌లాల్, ఖాదర్, నంద్యా నాయక్, చేగూరి వెంకటేశ్, రామచందర్, ఫరీద్, యాదయ్య, మహేశ్, ఇమ్రాన్, తోట శ్రీను, గాజుల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

**ఘనంగా జైపాల్‌రెడ్డి జయంతి.....**

కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి జయంతి వేడుకలను ఆమనగల్లు మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ చౌరస్తాలో జైపాల్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన ఆటో యూనియన్

**- ఆటోడ్రైవర్‌లు బిఎస్పి నీడలోకి రావాలి : గోపాల్ రాథోడ్**

**-బిఎస్పితోనే మన భవిష్యత్ తరాలు మారుతాయి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**మొయినాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :**
బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను రాష్ట్ర బహుజన ఆటో యూనియన్ నాయకులు, బహుజన ఆటోయూనియన్ రాష్ట్ర నాయకులు గోపాల్ రాథోడ్ మరియు వారి బృందం సోమవారయి మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా వారు బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సన్మానించారు, రాష్ట్ర బహుజన ఆటో డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ రాథోడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న బహుజన ఆటోడ్రైవర్లు బిఎస్పి పార్టీ నీడలోకి రావాలని పిలుపునిచ్చారు, తెలంగాణలోని జిల్లా, మండల, గ్రామ స్దాయిలో బహుజన ఆటోయూనియన్ కమిటీలు వేయాలని బిఎస్పి పార్టీ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో మన బ్రతుకులు మారుతయి తప్ప మరే పార్టీలతో మన బ్రతుకులు మారవన్నారు, ఈ సందర్భంగా డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారి సమస్యలను, బాగోగులను అడిగి తెలుసుకున్నారు, వారి కుటుంబాల గురించి, వారి పిల్లల చధువుల గూర్చి అడిగి తెలుసుకున్నారు, అనంతరం డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఎస్పితోనే మన పేద వర్గాల బిడ్డల భవిష్యత్ మారుతుందని బహుజన రాజ్యాంలో అటో డ్రైవర్లు కంపెనీ ఓనర్లు అవుతారని అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బహుజన ఎస్సి, ఎస్టీ, బీసీ, అగ్ర వర్ణాలోని పేద ఆటో డ్రైవర్లు బహుజన సమాజ్ పార్టీ నీడలోకి రావాలని అన్నారు, మన పేద వర్గాల కు అగ్ర కుల పార్టీలు న్యాయం చేయడం అసాధ్యమని, మన పిల్లల బంగారు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకోని బిఎస్పికి సపోర్ట్ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆటో యూనియన్‌లు పాల్గొని వారి పైసలను, వారి సమయాన్ని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం కోరకు వెచ్చించారని, కేసిఆర్ ఇంత వరకు ఆటో యూనియన్‌లకు ఎలాంటి ఆర్దిక సహయం చేయలేదని, కనీసం వారి బ్రతుకులు ఎంత దౌర్భాగ్య పరిస్దితిలో ఉన్నాయో కేసిఆర్ కు తెలియాదా, అన్ని ప్రశ్నించారు, తెలంగాణలో నిరుద్యోగం ఎక్కువై డిగ్రీలు, పీజీలు చదివి ఆటో డ్రైవర్లుగా బ్రతుకుతున్నారని బాదను వ్యక్తం చేశారు, రాబోయే రోజుల్లో బిఎస్పి ఆధికారంలోకి వస్తుందని, మన బ్రతుకులు మారబోతున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో బహుజన ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ రాతోడ్, వారి రాష్ట్ర కమిటి సభ్యులు తధితరులు పాల్గోన్నారు.

## ఆటల పోటీలలో గెలుపు, ఓటములు సహజం

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**



పూడూరు మండలం అంగడి చిట్టంపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డిజిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**పూడూరు. జనవరి 16, ప్రభాతవార్త :**
ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజం, ఓడినవారు నిరాశకు గురికాకూడదు, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఓపెన్‌టూ ఆల్ వాలీబాల్‌ను టోర్నమెంట్‌కు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల్లో చురుకుగా పాల్గొనే యువతకు శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. యువత చదువుతోపాటు ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. జిల్లాలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా గైడ్స్‌ను అందజేస్తున్నట్లు వివరించారు. తనహాయంలో రైతుల సంక్షేమం కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘాల్లో 100కోట్లతో నూతనంగా గోదాంలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను సకాలంలో అందజేసినట్లు, గోల్డ్‌లోన్ల రుణాలనుకూడా పెంచినట్లు వివరించారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో బిఎంఆర్ ట్రస్టు ద్వారా ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి జయమ్మదాస్, ఉప సర్పంచ్ లక్ష్మీ చెన్నయ్యగౌడ్, వికారాబాద్ ఎంపిడిఓ ఎం సత్యయ్య, పిఎసిఎస్ డైరెక్టర్లు శ్రీశైలం గౌడ్, చెన్నయ్యగౌడ్, నాయకులు కనకం మొగులయ్య, దాసు, భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, రైనాచందు, నర్సింలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మోత్సవాలు

**- హాజరైన పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**

**షాద్‌నగర్, జనవరి 16, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండలం గిరాయిగుట్ట తాండలోని లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నిర్వహించినపాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎండ్ల బండ్ల ఊరేగింపు స్వయంగా ఎడ్ల బండిని నడిని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయలంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతి గ్రామంలో మహిళలు వేసిన రంగవల్లిలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు ఎంతో ఐక్యమత్యంగా ఆటపాటల్లో పాల్గొని సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయభాస్కర్, మోహాన్‌సింగ్, నరసింహాయాదవ్, శ్యామ్ సుందర్‌రెడ్డి, సుధాకరప్ప, ఆకుల ప్రదీప్, అభిరామ్, శ్రీధర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, గణేష్‌నాయక్, ధశరథ్‌నాయక్, అరుణ్‌నాయక్, రమేష్‌నాక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఎడ్లబండిని నడుపుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

**-బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదు**

**- జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్**



జెండా ఆవిష్కరలో పాల్గొన్న బిజేపి నాయకులు

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త :**
బిజేపితోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్ కుమార్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామంలో బిజేపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.రమేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు చైతన్యవంతులుగా మారి బిజేపికి ఓటు ద్వారా మద్దతు పలకాలని అన్నారు. రాబోయే రోజులలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని, ఆ సర్కార్‌తోనే అభివృద్ది సాధ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో యువకులు అందరు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ సర్కార్ యువతను తప్పు దోవ పట్టిస్తోందని, యువత తలచుకుంటే ఏదైన సాధ్యమని అందుకు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సుస్థిర పాలన అందించడం బిజేపితోనే సాధ్యమని, రాబోయే ఎన్నికలలో తెలంగాణలో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సందీప్, మండల ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు మనోహర్‌రావు, పూజారి పాండు, గాజుల శాంతు కుమార్, విక్రమ్‌రెడ్డి, ఎస్‌సి మోర్చా నాయకులు భూమె నర్సింహ, యువ మోర్చా అధ్యక్షులు రమేష్ సాగర్, ప్రవీన్, క్రిష్ణ, రాములు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న శ్రీనివాస్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 16,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్లలో గత పది రోజుల నుంచి నిర్వహిస్తున్న ప్రిమియర్ లీగ్ సిజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ పోటీల్ ప్రథమ స్థానంలో కోల్కత్త నైట్ రైడర్ నిలవగ ద్వితియ స్థానంలో కింగ్ ఎలెవన్ పంజాబ్ జట్టు నిలిచింది. ప్రథమ, ద్వితియ స్థానంలో నిలిచిన క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ కమ్మరి భూపాచారి, ఎంపిటీసీ రావుల మంగమ్మల చేతుల మీదుగ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ సలీమ్, లింగంగౌడ్, చెన్నయ్య, శ్రీను. రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

**టోర్నమెంట్‌కు బహుమతి ప్రధానం**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్లలో నిర్వహించిన ప్రిమియార్ లీగ్ సిజన్ 3టోర్నమెంట్‌కు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుమగళ్ల శ్రీను రూ.10వేలు బహుకంరించినట్లు తెలిపారు. గ్రామ యువకుల కోరిక మేరకు టోర్నమెంట్‌లో రెండవ బహుమతిగా తాను రూ. 10వేలు అందజేసినట్లు వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లింగం గౌడ్, శ్రీను. ఎర్ర నర్సింహులు తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం: ఎంపిపి

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలకు రేషన్‌బియ్యం సరఫరా చేస్తుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని రేషన్‌దుకాణాన్ని సోమవారం ఆయన సందర్శించి లబ్దిదారునికి బియ్యం పంపిణీ చేశారు. జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం (పీడీఎస్) ద్వారా కేంద్రప్రభుత్వం ప్రతిఒక్కరికి ఐదుకిలోల చొప్పున చౌకధరల దుకాణాల ద్వారా నిరుపేదల ఆకలి తీర్చేందుకు అందిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు రేషన్‌బియ్యం సీఎం కేసీఆర్ ఇస్తున్నట్లుగా ప్రచారం చేస్తూ గ్రామాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంగన్‌వాడీలు, పాఠశాలలు, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు, పల్లెప్రకృతివనాలు, రైతువేదికలను కేంద్రప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తుండగా బీఆర్ఎస్ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దీనిపై బీజేపీ ద్వారా ప్రజలను చైతన్య చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు కుమారస్వామి, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, బేలె సురేశ్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, లింగం, చిత్తర ంజన్, శంకర్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో లబ్దిదారునికి రేషన్‌బియ్యం అందిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## వైభవంగా సంక్రాంతి సంబరాలు



ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళ, చిన్నారులు.



మంబాపూర్‌లో ఇంటిముందు ముగ్గులు వేస్తున్న దృశ్యం

**తాండూరులో**

**తాండూరు, జనవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా జరుపుకునే సంక్రాంతి పండుగను తాండూరులో వైభవంగా జరుపుకొన్నారు. ప్రతి పండుగను ఒక రోజు మాత్రమే జరుపుకొంటే సంక్రాంతి పండుగను భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులపాటు జరుపుకోవడం ఆనవాయితీ. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ సంక్రాంతి సంభరాలు అంబరాన్ని అంటేలా అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. తెల్లవారక ముందే మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లులతో, ముచ్చటైన గొబ్బమ్మలతో తమ భోగిళ్లను అందంగా అలంకరించారు. గంగిరేద్దుల ఆట, హరిదాసుల పాటలతో సంక్రాంతి సందడి మొదలైంది. ఇంట్లో ఉన్న పెద్దా, చిన్నా అందరు ఉదయాన్నే లేచి స్నానమాచరించి పలు దేవాలయాలను దర్శించుకున్నారు. పండగను పురస్కరించుకుని మహిళలు పిండి వంటల్లో నిమగ్నమైతే చిన్నారులు, యువకులు ఏమాత్రం తేడా లేకుండా మేడలపై నుండి గాలి పటాలను ఎగురవేస్తూ ఆకాశంలో హరివిల్లును పంచారు. ఇంటికి వచ్చిన బంధువులతో సరదాగా గడిపారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, జనవరి 16, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలు, యువతులు ఇంటిముందు కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేసారు. యువకులు, పిల్లలు కేరింతలు కొడుతు గాలిపటాలను ఎగురవేసారు. గంగిరెద్దుల ఆటలతో, హరిదాసు సంకీర్తనలతో ఆయా గ్రామాల ప్రజలు పులకించిపోయారు. పిండి వంటలు ఆరగించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మర్పల్లి మండంలో**

**మర్పల్లి జనవరి 16 ప్రభాతవార్త :** మర్పల్లిలోని అన్ని గ్రామాల్లో సంక్రాతి పండుగను ఘనంగా జరుపుకున్నారు గతమూడు రోజులుగా బోగి సంక్రాంతి, కనుమ పండుగను జరుపుకున్నారు సూర్యుడు మకర రాశిలోప్రవేశించడం సంవత్సరం పాటు కష్టపడి పండించిన పంటలుఇంటికి రావడంతో రైతులు సుక సంతోషాలతో పండుగనుజరుపుకుంటారు తెల్లవారకముందే ఆడపడుచుల ఆడవిడి పిల్లల కేరింతలు రంగురంగులతోలోగిల్లు అందంగా ముస్తాబయ్యాయి గ్రామాలన్ని రంగు రంగులముగులతో చల్లని చలిలోకి రంగుల దుప్పటి కప్పుకున్నట్లు అందగా మారాయి పనగరాలకు వెళ్లిన వారు పండుగకు గ్రామాలకు రావడంతో గ్రామాలన్ని సందడి మయంగా మారాయి.



గందిరెద్దుల ఆటలు